www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 18 డిసెంబర్ 2024



పెన్షనర్లకు సన్మానం

ప్రజాశక్తి- కడప అర్బన్ : జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. మంగళవారం పాత రిమ్స్‌లోని టిటిడిసి భవన్‌లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 75 వసంతాలు పూర్తి చేసుకున్న 46 మందిని సన్మానించారు. ముద్రా డ్యాన్స్ స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్‌జిఒ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలఎల్లారెడ్డి, జాతీయవర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి, రాధాకృష్ణ, నగేష్, నారాయణ, గానుగపెంట హనుమంతరావు, యోగా మాస్టర్ చలపతి గౌడ్ నాగయ్య, మల్లయ్య, దేవరాజ్, సుభాన్, రిటైర్డ్ ప్రిన్సిపల్ మస్తాన్, శంకరయ్య, సన్మాన గ్రహీతల బంధు మిత్రులు పాల్గొన్నారు.

ఎపిజిబిని కడపలోనే కొనసాగించాలి

- మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

ప్రజాశక్తి-కడప అర్బన్

రైతులకు, మధ్య తరగతికి, వ్యాపార వర్గాలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు (ఎపిజిబి) ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు. మంగళవారం స్థానిక యుటిఎఫ్ భవనంలో సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గేయానంద్ మాట్లాడుతూ ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కరవు పీడిత, వెనుకబడిన ప్రాంతమైన కడపలో బ్యాంకు ఉనికి ప్రాంతీయ అభివృద్ధికి కీలకంగా మారిందన్నారు. దేశంలో ఉన్న 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో అగ్ర స్థానంలో ఎపిజిబి ఉందని, 552 శాఖలతో రూ.50 వేల కోట్ల టర్నోవర్‌తో రూ.802 కోట్ల లాభాలతో రూ.4591 కోట్ల రిజర్వ్‌తో వ్యాపార రాబిస్వృద్ధిలో మిగతా గ్రామీణ బ్యాంకులన్నా అగ్ర భాగాన ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 4 గ్రామీణ బ్యాంకులను విలీనం చేస్తున్నందున, ఈ నాలుగు గ్రామీణ బ్యాంకులలో కడపకు సంబంధించిన ఎపిజిబి అన్ని రంగాలలో వ్యాపార పరంగా అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఇక్కడ 2800 ఉద్యోగులు పనిచేస్తున్నారని, మిగిలిన మూడు గ్రామీణ బ్యాంకుల్లో ఉద్యోగులను కలిపినా అంతమంది లేరంటూ, ఏ బ్యాంకు అయితే డిపాజిట్లు, టర్నోవర్ ఎక్కువగా ఉంటే అధిక శాతం మార్గదర్శకాల తొలి ప్రాధాన్యత ప్రకారంగా తీసుకోవాలన్న సూచన ఉందని, దాని ఆధారంగా కడప ప్రధాన కార్యాలయాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఇప్పటికే రాయలసీమ ప్రాంతంలో ఉన్న హైకోర్టు, లా యూనివర్సిటీ, ఎంఎస్‌ఎంఇ కేంద్రం, గతంలో అనంతపురానికి రావాల్సిన ఎయిమ్స్, ఇలాగా ఎన్నో రకాలుగా ఇక్కడి వాటిని ఇతర ప్రాంతాలకు తరలించి రాయలసీమ ప్రాంతాలకు అన్యాయం చేశారని, ఈ ఒకదడిని ఇలా కొనసాగించవద్దని కోరారు. రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వీనర్ డాక్టర్ సి.ఓబులేరెడ్డి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు జానమద్ది విజయ భాస్కర్, ఎపిజిబి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ బాబు మాట్లాడుతూ వ్యాపారం, టెక్నాలజీ, ఆర్‌బిఐ అనుమతించిన ప్రత్యేకమైన కరెన్సీ చెస్ట్ సౌకర్యం, సొంతభవనాలు ఎపిజిబికి మాత్రమే ఉన్నాయని తెలిపారు. కడపలోనే కొనసాగించడం సముచితమని కోరారు. 2006లో మాజీ ముఖ్య మంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి కడపలోనే ఎపిజిబి ప్రధాన కార్యాలయానికి 50 సెంట్ల విస్తీర్ణ స్థలాన్ని కూడా కేటాయించగా, 2015లో కడప నగరంలోని మరియాపురం వద్ద అన్ని సౌకర్యాలతో భవనాన్ని రూ.15 కోట్లతో నిర్మించారన్నారు. మిగిలిన ప్రాంతీయ బ్యాంకులకు సొంతభవనాలు కూడా లేవన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ బ్యాంకులకు స్పాన్సర్ బ్యాంకుగా కెనరా బ్యాంకు ఉండడం, ఆ కెనరా బ్యాంక్ హెడ్ ఆఫీస్ బెంగళూరులో ఉండడం కూడా కడపకు అడ్వాంటేజ్‌గా ఉంటుందని పేర్కొన్నారు. వెనకబడిన రాయలసీమ ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వడం కూడా చాలా అవసరమన్నారు. ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, విలీనం తరువాత ఏర్పడబోయే రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేయాలని కోరారు. సదస్సులో అనేక సంఘాల నాయకులు రాజశేఖర్ (జెవివి), అవధానం శ్రీనివాస్ (ఇన్సూరెన్స్), సుబ్బా రెడ్డి (పోస్టల్), సుధాకర్ (బిఎస్ఎన్ఎల్), శివశంకర్ (విద్యుత్), రామకృష్ణారెడ్డి (పెన్షనర్స్), ఎపిజిబి యూనియన్ నాయకులు హనుమంతరెడ్డి, మహమ్మద్, శ్రీనివాసరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

బ్యాంకర్ల సహకారం అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి) డిస్ట్రిక్ట్ లెవల్ రివ్యూ కమిటీ (డిఎల్‌ఆర్‌సి) బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని బ్యాంకుల నిర్దేశించిన పలురకాల రుణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు అందించడంలో వైఎస్‌ఆర్ జిల్లా పురోగమనంలో కొనసాగుతున్నందుకు బ్యాంకర్లను అభినందించారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డిఆర్‌డిఎ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత, పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలనుసారం వికసిత భారత్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్రప్రదేశ్ -2047 దిశగా వైఎస్‌ఆర్ జిల్లాను కూడా ముందుకు నడిపించాలన్నారు. అందుకనుగుణంగా 'వైఎస్‌ఆర్ విజన్ యాక్షన్ ప్లాన్ 2024-29' ప్రకారం జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ప్రతి మండలం నుంచి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను గుర్తించి వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్స్‌గా ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని పేర్కొన్నారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో నాబార్డు ఎజిఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్‌డిఒ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఎజిఎం మురళీ మోహన్, ఎస్‌బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యూఐబి ఎజిఎం లక్ష్మీ తులసి, ఎపిజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సిఇఒ రాజమ్మ, డిఆర్‌డిఎ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టరఖ్ శారదమ్మ, పరిశ్రమల శాఖ జీఎం చాంద్‌బాషా, వసాయ అనుబంధశాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

పిఆర్‌సిని తక్షణం అమలు చేయాలి

- ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక డిమాండ్

ప్రజాశక్తి - బద్వేలు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు తక్షణమే పిఆర్‌సిని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాదన విజయ కుమార్, జి.వెంకటసుబ్బారెడ్డి, పి.గోపాల్ రెడ్డి, ఎస్.ఓబుల్ రెడ్డి, ఎం.రవిశంకర్, సి.నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం బద్వేల్ లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐదేళ్ళకొకసారి పే రివిజన్‌ను అమలు చేయడంలో పాలకవర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన పిఆర్‌సిలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తాము అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన వైసిపి ప్రభుత్వం మాట తప్పి ఉన్న జీతాల్లో కోత విధించి ఉద్యోగులను దగా చేసిందని ఆరోపించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల్ని చెల్లించకపోగా ఉద్యోగులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఎపిజిఎల్ఐ లాంటి సొమ్ములను ప్రభుత్వం తమ అవసరాలకు మళ్లించుకుందని విమర్శించారు. అందుకు ప్రతిఫలంగానే గత ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలు నెరవేరతాయని, భావించి గత ఎన్నికలలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పట్టం కట్టారని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించలేదన్నారు. 2023 జూలై 1వ తేదీ నుండి 12వ పిఆర్‌సిని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో నియమించిన పిఆర్‌సి కమిషన్ చైర్మన్ డాక్టర్.మన్మోహన్‌సింగ్ తన బాధ్యతల నుండి తప్పుకున్నప్పటికీ, నూతనంగా కమిషన్‌ను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. పిఆర్‌సి అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రూ.23 వేల కోట్ల బకాయిలను తక్షణం చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకులంగా స్పందించకపోతే పోరు బాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్.రమేష్ రాజా, ఎ.పి.సంజీవరెడ్డి, టి.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్ : జిల్లాలోని సిమెంటు, సోలార్, ఆర్‌టిపిపి, ఇతర పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల.శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కడపలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడా లేని ఎక్కువ సిమెంటు పరిశ్రమలు మన జిల్లా లోనే ఉన్నాయన్నారు. ఇప్పుడు అదనంగా జమ్మలమడుగు నియోజకవర్గంలో రెండు సోలార్ ప్లాంట్లు నిర్వహిస్తున్నారని, ఎర్రగుంట ఆర్‌టిపిపి, బద్వేలులో ప్లైవుడ్ పరిశ్రమ, ఇతర చిన్న తరహా పరిశ్రమలు వంటివి ఉన్నాయని చెప్పారు. అందులో పని చేయడానికి స్థానికంగా యువతకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల నుంచి కార్మికుల పిలిపించుకుని పని చేయించుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో చదువుకున్న యువత ఉద్యోగ అవకాశాలు లేక వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ లాంటి కడప ప్రాంతాలలో ఎక్కువ నిరుద్యోగం ఉందని పేర్కొన్నారు. పరిశ్రమలలో భద్రత వంటి సౌకర్యాలు కూడా కల్పించడం లేదని తెలిపారు. దీని వల్ల జిల్లా లో సిమెంటు, ఆర్‌టిపిపిలో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. అధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు నిర్వహించి భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై చర్యలు తీసుకున్న దాఖలాలేవన్నారు. ఇప్పటికైనా స్థానిక యువతకు ప్రాధాన్యత కింద ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించాలని లేనిపక్షంలో యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక యువత ను కలుపుకుని పరిశ్రమల ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నగర కార్యదర్శి విజయ్, జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్ పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె : రైతులకు మెరుగైన సేవలందించాలని విస్తరణ సంచాలకులు డాక్టర్ జి. శివనారాయణ పేర్కొన్నారు. మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా అయన కెవికె సాంకేతిక కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి వాటి పురోగతిపై చర్చించారు. కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేసి సలహాలు సూచనలు అందించారు. కెవికె నమూనా క్షేత్రంలోని వర్మికంపోస్ట్ తయారీ కేంద్రాన్ని, పుట్టగొడుగుల పెంపక కేంద్రాన్ని, కోళ్ళు, గొర్రెలు, మేకల పెంపక కేంద్రాన్ని, ఉద్యాన పంటల ప్రదర్శన కేంద్రాన్ని, చిరుదాన్యలకు విలువల జోడింపు కేంద్రాన్ని, యంత్ర పరికరాలను సందర్శించి పలు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎ. వీరయ్య, ఏరువాక కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ కె. అంకయ్య కుమార్, కెవి శాస్త్రవేత్తలు, డాక్టర్ టి. మహేష్‌బాబు, డాక్టర్ కె. సాయి మహేశ్వరి, డాక్టర్ యస్. మానస, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కెవికె శాస్త్రవేత్తలతో వ్యవసాయ విస్తరణ సంచాలకులు



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

జాతీయ స్థాయి పోటీలకు

'శ్రీనలంద' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - కడప అర్బన్

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో శ్రీ నలంద పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుస్తీ పోటీలలో అండర్ - 17 విభాగంలో పదో తరగతికి చెందిన శశాంక్, 9వ తరగతికి చెందిన షేక్. మొహమ్మద్ ఫాజిల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఇద్దరిని మంగళవారం మండల విద్యాశాఖ అధికారిని ఆవుల అరుణ అభినందించారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, మండలానికి, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పాఠశాల కరస్పాండెంట్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపికవడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయి పోటీలు జనవరి 2 నుంచి 6 వరకు చత్తీష్‌ఘడ్ రాష్ట్రంలోని రాయిపూర్‌లో నిర్వహించే పోటీలలో వీరు పాల్గొంటున్నారని తెలిపారు. జాతీయస్థాయికి ఎన్నిక కావడం పై శిక్షణ ఇచ్చిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ వెంకటేష్‌ను పాఠశాల కరస్పాండెంట్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి -ఎర్రగుంట్ల

కాంట్రాక్టర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్రప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి కోరారు. మంగళవారం ఆర్‌టిపిపి మెయిన్ గేటు వద్ద కార్మిక సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను ఐదేళ్లుగా మభ్యపెట్టి తక్కువ వేతనాలతో పనులు చేయించుకుంటున్నారని అన్నారు. కార్మికుల వేతనాలు పెంచాలని వారికి పర్మినెంట్ దిశగా చర్యలు తీసుకోవాలని ఈనెల 22న కడపలో విద్యుత్ కార్మికుల రాయలసీమ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్ట్రగుల్ కమిటీ నాయకులు వెంకటస్వామి, కొండారెడ్డి, హరి ఓబులరెడ్డి, నరసింహులు, గిరిబాబు, చిన్న రెడ్డి, గంగయ్య, పుల్లారెడ్డి పాల్గొన్నారు.



అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలియజేస్తున్న కార్మికులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలని

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి-కడప అర్బన్

కోవిడ్, అదనపు కార్మికులకు పెండింగ్లో ఉన్న వైధనాలను చెల్లించాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కడప కార్పొరేషన్ ఎదుట డ్రైవర్ల కమిటీ కార్యదర్శి సుంకర కిరణ్ అధ్యక్షతన అర్థం నగ్న ప్రదర్శనతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కోవిడ్, అదనపు కార్మికులకు 3 నెలలు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. తక్షణమే వేతనాలు కార్మికుల ఖాతాలో వేయాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. క్రిస్మస్ పండగ నిర్వహించుకునే వారిలో కార్మికులు అధికంగా ఉన్నారని పండగ పూట వారిని వారి కుటుంబాలని పస్తులు పెట్టొద్దని కోరారు. అవసరమైతే కడపనగరాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు కె.తిరుపాల్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇఎస్ఐ, పిఎఫ్‌లో కార్మికులకు అనేక బెనిఫిట్స్ ఉన్నాయని, ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు చంద్రారెడ్డి, మున్సిపల్ ఫెడరేషన్ నాయకులు శ్రీరామ్, నాగరాజు, సాయి, రాజు, హరి, పెంచలయ్య, నాగేంద్ర, బద్రి, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలి : డిఆర్ఒ

ప్రజాశక్తి - కడప

జిల్లాలోని 5 పరీక్షా కేంద్రాల్లో ఎపిఎఎస్‌సి డిపార్ట్ మెంటల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డిఆర్ఒ ఎం. విశ్వేశ్వర నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని డిఆర్ఒఛాంబరుల పరీక్షల నిర్వహణపె పరీక్షల జిల్లా ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ పరీక్షలు ఈ నెల 18వ నుంచి 23 వరకు రెండు సెషన్లలో ఉంటాయన్నారు. అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు ఉదయం 08.30 గంటల నుండి 09.30 గంటల వరకు, మధ్యాహ్నం 01,30 గంటల నుండి 02.15 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలి సూచించారు .పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు. జిల్లాలోని కడప నగర పరిధిలో 01, చింతకొమ్మ దిన్నె మండల పరిధిలో 03 మరియు ప్రొద్దుటూరు మండల పరిధిలో 01 పరీక్షా కేంద్రలతో కలిపి మొత్తం 05 కేంద్రాల్లో నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి

- జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్.రమణ

ప్రజాశక్తి - కడప

అపారమైన అనుభవం కలిగిన దుర్గా ప్రసాద్ ద్వారా శిక్షణ తీసుకుని తమ సా మర్థ్యాన్ని పెంపొందిం చుకోవాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ అన్నారు. భారత ప్రభుత్వ అధికార మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహిస్తున్న 'కార్యాచరణ భద్రత, విపత్తు నిర్వహణ' శిక్షణ కార్యక్రమం మంగళవారం రెండవ రోజు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఒడో రోజు శిక్షణ ఇస్తున్న అధికారి దుర్గాప్రసాద్ గతంలో 2003వ సంవత్సరంలో కడప జిల్లాలో ఎస్ఇగా విధులు నిర్వర్తించారని, చీఫ్ ఇంజీర్‌గా విమరణ పొంది అపారమైన అనుభవం కలిగిన వ్యక్తి అన్నారు. ప్రమాదాలను నివారించడానికి విద్యుత్‌పరంగా సురక్షితమైన విధానాలను అవలంభించడానికి, ఏదైనా విపత్తు పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిబ్బంది సామర్థ్యాన్ని పెంపొందించడం శిక్షణ ముఖ్య లక్ష్యం అని తెలిపారు. విద్యుత్ భద్రత విధానాలు, ప్రమాద నివారణ పద్ధతులపై, అగ్ని ప్రమాదాలపై లోతైన అవగాహన ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌పిటిఐ డైరెక్టర్ కె ముత్తుకుమార్, డిప్యూరిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణదేవ, శిక్షణ తీసుకునే ఎపిఎస్‌పి డిసిఎల్ సిబ్బంది పాల్గొన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న విద్యుత్ ఎస్ఇ రమణ

కాంగ్రెస్‌లో విభేదాలు!

డిసిసి వర్సెస్ సిటీ అధ్యక్షులు

ప్రొటోకాల్ పేరిట వాదోపవాదాలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/కడప

కాంగ్రెస్ పార్టీలో విభేధాలు భగ్గుమన్నాయి. పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల జన్మదిన వేడుకల నిర్వహణ సందర్భంగా మంగళవారం డిసిసి అధ్యక్షులు విజయజ్యోతి, నగర అధ్యక్షులు అఫ్జల్‌ఖాన్ మధ్య ప్రొటోకాల్ పేరిట వివాదం నెలకొంది. షర్మిల జన్మదిన వేడుకలకు అఫ్జల్‌ఖాన్ తనను పిలవకుండా నిర్వహించడమేమిటని ప్రశ్నించడంతో వివాదం నెలకొంది. ఇద్దరు నాయకులు తమ తమ కార్యక్రమాలకు పరస్పరం ఆహ్వా నించుకోకపోవడం సమస్యగా మారింది. ఇద్దరు నాయకుల మధ్య విబేధాలు పొడచూపాయి. డిసిసి కార్యాలయంతో డిసిసి అధ్యక్షులుకు సంబంధం లేద నడం ఏమిటని, తాను రాష్ట్ర పార్టీతోనే మాట్లాడతానని విజయజ్యోతి పేర్కొ నడంతో వివాదం ముదిరిపాకాన పడింది. సమన్వయంతో పనిచేయాల్సిన పరిస్థితుల్లో గిల్లిగజ్జాలు పెట్టుకోవడం ఏమిటనే వాదన శ్రేణుల నుంచి విని పిస్తోంది. జిల్లా నాయకత్వం ఒకరిపై మరొకరు పరస్పరం రాష్ట్ర పార్టీకి ఫిర్యా దులు చేసుకోవడం వెళ్లనుండడం కాంగ్రెస్ శ్రేణుల్ని గందరగోళంలో పడేసింది.

ప్రచురణ అభినందనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆచార్య జి.శివారెడ్డి వ్యాఖ్యానం చేసిన వేమన పద్యాలను కర్ణాటక ధార్వాడ్ విశ్వవిద్యాలయం ప్రోత్సాహంతో మహా యోగి వేమన పీఠాధిపతి హేమారెడ్డి కన్నడ భాషలో మల్లేశప్పతో అనువాదం చేయించి 10,000 కాపీలను ప్రచురించడం అభినందనీయమని వైఎస్‌ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. మంగళవారం కడప రెడ్డి సేవా సమితి సమావేశ మందిరంలో జిల్లా రచయితల సంఘం, రెడ్డి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈ పుస్తకాన్ని లెక్కల కొండారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, అధ్యక్షులు కుప్పిరెడ్డి నాగిరెడ్డి, కోశాధికారి గుడ్ల ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయంలో రసాయనిక శాస్త్ర ఆచార్యులుగా ఉండిన శివారెడ్డి వేమన యో పై ఇంత లోతైన అధ్యయనం చేసి అనేక పద్యాల ద్వారా వేమన తత్వాన్ని పరిశీలించి నాగార్జునుడు, వేమనల శూన్యవాదం ఒక్కటేనని నిరూపించే ప్రయత్నం చేయడం ప్రశంసనీయమన్నారు.కార్యక్రమంలో వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు స్వెటర్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

చలి తీవ్రత అధికంగా ఉన్నందున మున్సిపల్ కార్మికులకు అధికారులు స్వెటర్లు అందజేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి గోపి డిమాండ్ చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ నగరంలో పనిచేస్తున్న కార్మికులకు స్వెటర్లు ఇవ్వాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేశామని చెప్పారు. ఆయన ఎఇకి ఎండార్స్ చేశారని తెలిపారు. ఎఇ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామని పేర్కొన్నారు. రెండు సంవత్సరాలు ఇలాగే చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా గండి, లింగంపల్లి, బండి కనుమ వద్ద నిత్యం రాత్రి, ఉదయం వరకు మోటార్స్ దగ్గర కార్మికులు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. అక్కడ మంచు ఎక్కువగా ఉందన్నారు. కానీ అధికారులు పట్టించు కోవడం లేదని చెప్పారు. చలి వల్ల ఎక్కువ మందికి జ్వరాలు, జలుబు చేస్తుందని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్వెటర్లు ఇవ్వాలని, లేని పక్షం లో సోమవారం నుంచి ఆందోళనకు వెళ్తామని హెచ్చరించారు. సమావేశంలో నగర్ కమిటీ నాయకులు ప్రదీప్ కుమార్, మురళి కృష్ణ పాల్గొన్నారు.

వైవీయూను సందర్శించిన ఐఎస్ఒ బృందం

ప్రజాశక్తి కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్(ఐఎస్ఒ) ప్రతినిధుల బృందం సందర్శించింది. తొలుత ప్రతినిధుల బృందం హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సిఇఒ ఆలపాటి శివయ్య, ఆడిటర్ టి. సుమాదేవి విశ్వవిద్యాలయ విసి ఆచార్య కె. కృష్ణారెడ్డిని కలిశారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ప్రిన్సిపల్ ప్రొ.ఎస్. రఘునాథరెడ్డి, ఐక్యూఎసి సంచాలకులు డాక్టర్ ఎల్. సుబ్రహ్మణ్యంశర్మ, డిప్యూటీ డైరక్టర్ ఎం.సుబోష్ చంద్ర, గ్రీన్ అండ్ ఎనర్జీ సభ్యులతో సమావేశమయ్యారు. అనంతరం విశ్వవిద్యాలయంలోని హ్యుమానిటీస్ బ్లాక్, సైన్స్ బ్లాక్, గురుకులం భవనాలలోని డిపార్ట్మెంట్లను పరిశీలించారు. శాఖలలో జరుగుతున్న ప్రగతిని ప్రత్యక్షంగా గమనించారు. నాణ్యమైన బోధన, ప్రయోగాలు, అధునాతన ప్రయోగశాలలు, పరిశోధనలు, అత్యున్నత ప్రమాణాలు కలిగిన పరిశోధన పత్రాలను వారు చూశారు. అధ్యాపకులు పొందిన పేటెంట్లు, ప్రభుత్వ నుంచి, ప్రతిష్టాత్మక సంస్థల నుంచి అందుకున్న అవార్డులు, వివిధ శాఖల్లో అమలు చేస్తున్న నూతన విధానాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, విద్యార్థుల ప్రయోజనార్థం పనిచేస్తున్న పలు విభాగాలు వాటి పనితీరును మదింపు చేశారు. విద్యార్థుల మౌలిక వసతులు , పచ్చదనం తో ఉన్న విద్యాలయ పరిసరాలను ప్రత్యక్షంగా చూశారు. బుధవారం కూడా విశ్వవిద్యాలయంలో పరిశీలన ఉంటుందని ంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు.



వైవీయూ సందర్శనలో ఐఎస్ఒ బృందం సభ్యులు



షర్మిల పుట్టిన రోజు వేడుకల్లో మాట్లాడుతున్న ఎన్.డి. విజయజ్యోతి

ఘనంగా షర్మిల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కడప

కడప నగరంలోని 5వ డివిజన్, అశోక్ నగరలో మంగళవారం వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు కడప అసెంబ్లీ కో– ఆర్డినేటర్ బండి జకరయ్య నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు ఎన్.డి. విజయ జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కడప నగర కాంగ్రెస్ అధ్యక్షులు టి.కె. అఫ్జల్ ఖాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్, యువ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుశీల్‌కుమార్, మార్తమ్మ, మల్లెం విజయభాస్కర్, ప్రసాద్ గౌడ్, కుల్లయ్య, ఫజ్లుల్లా, ఫక్రుద్దీన్, నగరత్న గౌడ్, శ్యామలమ్మ, సంజయ్ కాంత, హమీద్ పాల్గొన్నారు.

నగర అధ్యక్షులుఅఫ్జల్ ఖాన్ ఆదేశాలు మేరకు కడప నగరంలోని 7,31,41,23,43,40,44,23,25,39,36,33. కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్‌ఛార్జులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అఫ్జల్‌ఖాన్ పాల్గొని పలు సేవా కార్యక్రమాలు ప్రారంభించారు.

కాశినాయన : పిసిసి అధ్యక్షులు షర్మిల పుట్టిన రోజు వేడుకలు మండలంలోని బాలమ్మ అనాధాశ్రమంలో డిసిసి అధ్యక్షులు ఎన్.డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మంగళవారం అనాధాశ్రమంలో వందమంది అనాధల మధ్య కేక్ కట్ చేసి వారికి ఆపిల్ పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆశ్రమం ఫాదర్, సిస్టర్లు పాల్గొన్నారు

పులివెందుల రూరల్ : లీలావతి ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో మంగళవారం వైఎస్ షర్మిల 51వ జన్మదిన వేడుకలను పులివెందుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి ధ్రువ కుమార్‌రెడ్డి, పులివెందుల మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేట్ కట్‌చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగాల మండల అధ్యక్షులు శివ శంకర్‌రెడ్డి, తొండూరు మండల అధ్యక్షులు వినోద్‌కుమార్‌రెడ్డి, సాయి, విజయ్, శ్యామ్, శివ పాల్గొన్నారు.

ఖాజీపేట : షర్మిల పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటం గురువాయ పల్లెలో ప్రముఖ వైద్యులు, ఎంపిటిసి సభ్యులు డాక్టర్ మహమ్మద్ ఫయాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఖాజీపేటలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పండ్లు, స్వీట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ మాజీ మాజీ కార్యదర్శి గున్నంపాటి వెంకటరమణ, ముస్లిం మైనారిటీ నాయకులు హాజీ గౌస్, వడలు మహ బూబ్ బాషా, చాను, షాహిద్ పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ పనులు పరిశీలన

ప్రజాశక్తి - చాపాడు :

మండల పరిధిలోని వి.వి కొటాల్ వద్ద ఆగిన విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులను మంగళవారం మండల ట్రాన్స్‌కో ఎఇ రామభద్రయ్య, సబ్ ఇంజినీర్ సాయి ప్రసాద్ పరిశీలించారు. గ్రామాలకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్తు లైన్లను వివి కొట్టాల్ వద్ద రైతులు అడ్డుకున్నారు. దీంతో పనులు నిలిచిపోయాయి. టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి అధికారులతో కలిసి స్థానిక రైతులతో చర్చించారు. గ్రామం నుంచి మెద్రాయపల్లె రోడ్డుకు అనుసంధాన రోడ్డు వెంబడి విద్యుత్తు లైను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ మార్గం కొన్ని కారణాలతో పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉంది. మొదటగా రోడ్డును పూర్తి చేసిన తరువాత విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేయించాలని రైతులు సూచించారు. సమస్యను త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వివి కొటాలు రైతులు, ట్రాన్స్ కో సిబ్బంది పాల్గొన్నారు.

పక్కాగృహాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కొండాపురం


కొనేళ్లుగా పక్కాగృహాలు నోచుకోని వారు పిఎంఎవై 2.0 పథకం ద్వారా గృహాలకు దరఖాస్తులు చేసుకోవాలని హౌసింగ్ ఎఇ గురురాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సొంత స్థలం లేని వారికీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, గృహనిర్మాణ శాఖ పీడీ రాజారత్నం, మండల ఇన్‌ఛార్జి శివనారాయణరెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, జమ్మలమడుగు డిఇఇ రాజశేఖర్ ఆధ్వర్యంలో మంజూరు చేయిస్తామని తెలిపారు.

పంటల వివరాలు నమోదు చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ :

రైతులు పంటల వివరాలను ఇ–పంటలో నమోదు చేయాలని వ్యవసాయ శాఖ ఎడిఎ శంకర్ నాయక్ కోరారు. మంగళ వారం నానాపల్లెలో మండల వ్యవసాయ అధికారి ఎస్.వి. సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ రబీలో పంటల ఇన్సూరెన్స్ ప్రీమియం ఈనెల 31 చెల్లించాలని పేర్కొన్నారు. పదిమంది రైతులు గ్రూపుగా ఏర్పడి రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా రైతులు తమ ఉత్పత్తులను అధిక ధరలకు అమ్ముకోవచ్చని తెలిపారు. అనంతరం ఉల్లి పంటలను పరిశీలించి సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈఓ లు యోహారాజ్ పావని, రైతులు పాల్గొన్నారు.

గోపవరం : ప్రకృతి వ్యవసాయంతో ప్రయో జనాలున్నాయని వ్యవసాయ సంచాలకులు నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని శ్రీనివాసపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వ్యవసాయ సంచాలకులు హాజరై ఎల్లాల సుబ్బారెడ్డి సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి కత్తెర పురుగు ఉధృతిని గమనించారు. నివారణకు అజ్ఞాస్త్రం, బ్రహ్మాస్త్రం తయారు చేయడం, తల్లి పురుగుల నివారణకు లింగకర్షక బుట్టలు అమర్చారు. నానోడీ ి పిచి కారి చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రైతులు సాగు చేస్తున్న ప్రతి పంటను నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ప్రచురించే పాడి పంటలు మాస పత్రిక గురించి వివరించారు. అనంతరం గోపవరం మండల పరిధిలోని బద్వేల్ మున్సిపాలిటీలోని సాయి సప్తగిరి ఏజెన్సీ అనే పురుగు మందులు, విత్తనాలు ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు.నాణ్యమైన ఉత్పాదకాలు గరిష్ట అమ్మకపు ధరకు లోబడి విక్రయించాలని సూచించారు. తప్పని సరిగా రైతు సంతకం, డీలర్ సంతకంతో కూడిన రసీదులు తప్పకుండా ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మద్యారి సుబ్బయ్య, ఎల్లాల సుబ్బారెడ్డి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలు, సలహాలిస్తున్న వ్యవసాయాధికారులు

క్రైం కార్నర్

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొండాపురం

మండలంలోని లావనూరు గ్రామ సమీపంలో కంపచెట్లలో ఓ మృతదేహం లభ్యమైం. ఎస్ఐ విద్యాసాగర్ వివరాల మేరకు.. అనంతపురం జిల్లా ఎల్లనూరు మండలానికి చెందిన బాలయ్య కుమారుడు సురేష్ (35) గా గుర్తించారు ఇతను అనుమానాస్పదంగా మృతి చెందాడని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ పేర్కొన్నారు.

ప్రశాంతంగా కెసి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు



నియామక పత్రం అందుకుంటున్న కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ-12 చైర్మన్ గురివిరెడ్డి



నియామక పత్రం అందుకుంటున్న కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ-10 వైస్ చైర్మన్ లోకేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు కెసి కెనాల్ కార్యాలయంలో మంగళవారం డిస్ట్రిబ్యూటరీ కమిటీ –12కు ఎన్నికల అధికారి శేషుబాబు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ– 12 లో సోమాపురం, భూమాయపల్లి, అల్లాడుపల్లి, మిడుతూరు, ఏటూరు డబ్ల్యూఎలున్నాయి. అల్లాడుపల్లె డబ్ల్యూఎ ద్వార్యల గురివిరెడ్డిని చైర్మెన్‌గా, భూమాయపల్లె డబ్ల్యూఎ వైస్ చైర్మన్‌గా తుంగ చెంద్రాయుడును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డిస్ట్రిబ్యూటరీ- 13 చైర్మన్‌గా రెడ్యం రవీంద్రారెడ్డి... డిస్ట్రిబ్యూటరీ కమిటీ –13కు ఎన్నికల అధికారి రామస్వామి శివకుమార్ ఎన్నిక నిర్వహించారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ –13లో మైదుకూరు, శివపురం, సుంకేసుల, కొత్తూరు, చెన్నముక్కపల్లె డబ్ల్యూఎలు ఉన్నాయి. చెన్నముక్కపల్లెరెడ్డి రవీంద్రారెడ్డిని చైర్మన్‌గా సభ్యులు ఎన్నుకున్నారు. కొత్తూరు డబ్ల్యూఎలో నంద్యాల సుబ్బయ్య యాదవ్‌ను వైస్ చైర్మన్‌గా సభ్యులు ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు .మైదుకూరు అర్బన్ సిఐ హసం భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఖాజీపేట టిడిపి మండల శాఖ అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, టిడిపి నాయకులు వేమారెడ్డి, వీర శేఖర్ రెడ్డి, అంకిరెడ్డి పల్లె నాగిరెడ్డి, మురళీ మోహన్ రెడ్డి,నాగ మోహన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూటరీ -10 చైర్మన్‌గా కోనేటి హరినాథ్.. దువ్వూరు కెసి కెనాల్ కార్యాలయంలో మంగళవారం డిస్ట్రిబ్యూటరీ కమిటీ –10కి ఎన్నికల అధికారి రాజేంద్ర ప్రసాద్ ఎన్నిక నిర్వ హించారు. కోనేటి హరినాథ్ చైర్మెన్‌గా, మదూరు డబ్ల్యూఎ నంద్యాల లోకేశ్వ ర్‌రెడ్డి వైస్ చైర్మన్ గా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు టిడిపి మండల శాఖ అధ్యక్షులు వెంకటరమణరెడ్డి,శివ రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : మండలంలోని కసనూరు, సింహాద్రిపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లుగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండలంలోని అంకలమ్మ గూడూరులోని పులివెందుల బ్రాంచ్ కెనాల్ ఉప కార్యాలయంలో ఎన్నికల అధికారి రాజశేఖర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఎన్నికలలో కసనూరు నీటి సంఘం అధ్యక్షులుగా మారెడ్డి జోగిరెడ్డిని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా సభ్యులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తొండూరు నీటి సంఘం అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సింహాద్రిపురం తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సింహాద్రిపురం డిస్ట్రిబ్యూటరీ చైర్మన్‌గా హిమ కుంట్ల నీటి సంఘం అధ్యక్షుడు సూర్య శేఖర్ రెడ్డిని సభ్యులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మదూరు నీటి సంఘం అధ్యక్షులు చాణిక్యరెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారులు ఎంపికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులను అభినందించారు

మా భూములను తిరిగి ఇప్పించండి

- రెవెన్యూ సదస్సులో రైతుల వేడుకోలు



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసి సమస్య చెబుతున్న రైతులు

ప్రజాశక్తి - వేంపల్లె

పాములూరు పంచాయతీ పరిధిలో ఉన్న తమ భూములను రిటైర్డ్ విఆర్ఓ చిన్న నాగసుబ్బారెడ్డి దొంగ డాక్యుమెంట్లుతో ఎక్కించుకున్నారని, తిరిగి మా భూములను ఇప్పించాలని కత్తులూరు, నందిపల్లి గ్రామానికి చెందిన రైతులు కోరారు. మంగళవారం మండలంలోని పాములూరు గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ నేపథ్యంలో తహశీల్దార్ హరినాథ్‌రెడ్డికి నందిపల్లె, కత్తులూరు గ్రామానికి చెందిన కోడూరు రామలింగారెడ్డి, మల్లంగి బయాపురెడ్డి, యాతం గంగిరెడ్డిలతో పాటు పలువురు రైతులు కలిసి విశ్రాంత విఆర్ఓ చిన్న నాగ సుబ్బారెడ్డిపై వినతి పత్రం ద్వారా ఫిర్యాదుచేశారు. సర్వే నెంబరు 167/1లో 0.47 సెంట్ల భూమిని నాగసుబ్బారెడ్డి ఆన్‌లైన్ చేసుకున్నారని చెప్పారు. రామలింగారెడ్డి అనే రైతుకు చెందిన భూమిని కూడా దొంగ డాక్యుమెంట్లుతో ఎక్కించుకున్నట్లు ఆరోపించారు. పదేళ్ల నుంచి ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు రావడం లేదన్నారు. పూర్వంతమ పెద్దలు సంపాదించిన భూములు పాములూరు పొలంలో ఉన్నట్లు చెప్పారు. తమ అనుభవంలో ఉన్న భూములను దొంగ డాక్యుమెంట్లుతో ఎక్కించుకున్నారని, ఆన్ లైన్‌లో తొలగించి తమ పేర్లతో ఆన్ లైన్‌లో ఎక్కించాలని కోరారు. 2007 తన భూమికి వరకు అడంగల్ వచ్చిందని తర్వాత రావడం లేదని పాములూరుకు చెందిన దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబర్ 80/8 లో 30 సెంట్లు, 86/4 లో 29 సెంట్లు భూమి అయ్యవారిపల్లి చెందిన రామసుబ్బమ్మ పేరుతో అడంగల్ వస్తున్నట్లు శంకర్ రెడ్డి తెలిపారు. అనంతరం పలువురు రైతులు భూములకు చెందిన సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. దొంగ డాక్యుమెంట్లుతో ఇతర భూములను ఎక్కించుకొన్న రిటైర్డ్ విఆర్ఓ చిన్న నాగసుబ్బారెడ్డిని కూడా పిలిపించి ఆయన వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి నిజమైన రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దొంగ డాక్యుమెంట్లుతో భూములు రిజిస్ట్రేషన్ చేయిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సదస్సులో మండల సర్వేయర్ గంగయ్య, ఆర్ఐ లోకేష్ తో పాటు విఆర్ఓలు, రైతులు పాల్గొన్నారు. **తొండూరు :** గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహశీల్దార్ బి. రామచంద్రుడు అన్నారు. మంగళవారం మండలంలోని బూచుపల్లి రైతు భరోసా కేంద్రంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూముల కొలతలు పట్టాదారు పాసు పుస్తకాలు, ఆన్‌లైన్‌లో భూములు ఎక్కించుట, భూసర్వేలు తదితర వాటిపై అర్జీలను రైతులు సమర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు ఇచ్చిన అర్జీలను ఆన్‌లైన్‌లో ఎక్కించి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు.కార్యక్రమంలో రీ సర్వే డిటి రాజేశ్వరి, డిప్యూటీ తహ శీల్దార్ రామకృష్ణరెడ్డి, మండల సర్వే రాఘవేంద్ర, ఏసోబు, విఆర్ఓ నాగరాజు, రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - వేంపల్లె

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ కోసం ప్రజల భాగస్వామ్యం, సమర్ధవంతమైన ఆర్థిక ప్రణాళికతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేసినప్పుడే సాధ్యం అవుతుందని ఎపిఎస్ఐఆర్‌డి అబ్జర్వర్ అబ్జర్వర్ భార్గవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమీపంలో ఉన్న వైఎస్ఆర్ సభా భవనంలో పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను అనుసరించి 9 మానవ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం గ్రామ స్థాయి నుంచి మెరుగైన సౌకర్యాలు కల్పన కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. పేదరిక నిర్మూలన, ఆకలి బాధలను నివారించి ఆహారం భద్రతను కల్పించడంతో పాటు నాణ్యమైన విద్య, వైద్యం, తాగునీరు, లింగ అసమానత్వం రూపుమాపడం వంటి లక్ష్యాలను అమలు చేయాలని కోరారు. ఈ లక్ష్య సాధన కోసం క్షేత్ర స్థాయిలోకి పటిష్టంగా తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, పిఆర్ ఎఇ శ్రీనివాసులుతో పాటు సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చాపాడు : సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు ఎంపిక చేసుకొని గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడిఓ వీరకిషోర్ తెలిపారు. మంగ ళవారం స్థానిక కార్యాలయంలో విఆర్ఓలు, సర్వేయర్లు, ఎఎన్ఎంలు, విఎఎలు, ఎనర్జీ అసిస్టెంట్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాలలో స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి వాటి ద్వారా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో సర్పంచుల సహకారంతో అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. 2030, 2047 నాటికి సాధించాల్సిన లక్ష్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం ట్రైనర్లు సిబ్బందికి గ్రామ పంచాయతీల అభివృద్ధిపై సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎఓ రామానుజం, సిబ్బంది పాల్గొన్నారు.

వేముల : మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోలో ఎంపిడిఓ భూమిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సుస్థిర అభివృద్ధి, పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ పొందిన మండల స్థాయి అధికారులు శిక్షణ ఇచ్చారు.రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ నుండి కుమారి భార్గవి పరిశీలకులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.



ముద్దనూరు : శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎల్‌పిఓ తిమ్మక్క

ముద్దనూరు : గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సర్పంచులు, సిబ్బంది కృషి చేయాలని జమ్మలమడుగు డివిజనల్ పంచాయతీ అధికారి తిమ్మక్క అన్నారు. స్థానిక ఎంపిడిఓ సభా భవనంలో ఎంపిడిఓ ముకుందారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బందికి స్థానికీకరణ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించారు. తరగతులను డిఎల్‌పిఓ తిమ్మక్క పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లోని నీటి ట్యాంకులను 15 రోజులకు ఒక సారి శుభ్రం చేయాలన్నారు. ట్యాంకులు శుభ్రం చేసిన తర్వాత తేదీలను నమోదు చేయాలన్నారు. రోజూ క్లోరినేషన్ చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలో నిర్మించిన (ఎస్ డబ్ల్యూపిసి)చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు సిబ్బంది కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి వీరభద్రుడు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ హరీష్, ఎపిఎం అపర్ణాదేవి, ఎపిఓ గంగయ్య, ముద్దనూరు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు, రిసోర్స్ పర్సన్ పుల్లారెడ్డి పాల్గొన్నారు.

నూర్పిడి సమయంలో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చాపాడు : వరి నూర్పిడి చేపట్టే రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి మ్యాగీ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పెద్ద గురువలూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మండల పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన వరి పంట నూర్పిడి కొనసాగుతుందన్నారు. తుపాన్ ప్రభావం ఉండడంతో రైతులు అప్రమత్తంగా ఉంటూ టార్పలిన్ పట్టలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఫసల్ బీమా గడువు ముగిసిందని రైతులకు గుర్తించుకోవాలన్నారు. ఆరుతడి పంటలు సాగు చేసే రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో బిల్లులు కచ్చితంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలగిరి రాజేష్ రెడ్డి, విఎఎ మాధవిలత, రైతులు పాల్గొన్నారు.

విజ్ఞాన మేళాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-రాయచోటి : విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాల విజ్ఞానాన్ని వెలికితీసి ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న కలామ్స్ విజన్–2024 సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని జిల్లాలోని హైస్కూల్ విద్యార్థులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో కలామ్స్ విజన్ సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్ పో ప్రాజెక్టు పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రయివేటు హైస్కూల్ విద్యార్థులు విజ్ఞాన మేళలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పిల్లలలోని సృజనాత్మకతను వెలికి తీసి వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించేటట్లు ఈ కలామ్స్ విజన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 27, 28వ తేదీలలో రెండు రోజులు పట్టణంలోని సందీప్ హైస్కూల్‌లో నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రతిభ కళాశాల చైర్మన్ శివ గంగిరెడ్డి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్‌సి కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - చాపాడు

సోమాపురం ఎస్‌సి కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తహశీల్దార్ రమాకుమారి తెలిపారు. మంగళవారం సోమాపురం సచివాలయంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. అందులో భాగంగా ఎస్‌సి కాలనీలో సిబ్బందితో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా డ్రెయినేజీ సమస్య గ్రామంలో అధికంగా ఉందని ప్రజలు తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలు కూడా స్వచ్ఛందంగా వ్యర్థనీటిని రోడ్లపై కి వదలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతుల నుంచి 23 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో డిటి కృష్ణారెడ్డి, రిసర్వే డిటి నారాయణస్వామి, ఆర్ఐ చంద్రశేఖర్ రెడ్డి, సర్వేయర్ లక్ష్మీనారాయణ, విఆర్ఓ సుబ్బన్న, రైతులు పాల్గొన్నారు.

నూతన రోడ్డును ఏర్పాటు చేస్తాం

ప్రజాశక్తి-ఖాజీపేట

టీచర్స్ కాలనీలో నూతన రోడ్డు ఏర్పాటు చేస్తామని ఎంపిడిఓ దివిజా సంపతి పేర్కొన్నారు. స్థానిక టీచర్స్ కాలనీలోని పలు వీధులలో మంగళవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. రహదారులు లేక తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వర్షాకాలంలో రోడ్డుపై చేరడం వల్ల దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. మురుగుపారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వాపోయారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని, డ్రెయినేజీతోపాటు నూతన సిసి రోడ్డు ఏర్పాటుకు చర్యలు చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రోబోటిక్ టెక్నాలజీతో పాక్షిక మోకాలి మార్పిడి శస్త్రచికిత్స

- డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్



ఆపరేషన్ చేయించుకున్న మహిళతో డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి

రాయలసీమలోనే మొట్టమొదటిసారి రోబోటిక్ టెక్నాలజీ ద్వారా పాక్షిక మోకాలి మార్పిడి శాస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించామని డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి అన్నారు. మంగళవారం విద్యాసాగర్ ఆసుపత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా మోకాలులో 3 భాగాలు ఉంటాయని తెలిపారు. ఏ భాగం దెబ్బతిన్నా, అరిగినా మోకాలు నొప్పి వస్తుందని చెప్పారు. పూర్తిగా మోకాలి మార్పిడి చేయకుండా పాక్షికంగా అరిగిన మోకాలు భాగాన్ని మాత్రమే మార్పిడి చేయవచ్చని పేర్కొన్నారు. ఈ శస్త్రచికిత్సను పూర్తి స్థాయిలో వందశాతం సత్ఫలితాలు తీసుకురావడానికి అత్యాధునిక టెక్నాలజీతో పాటు శస్త్రచికిత్సలో ప్రతిభ తోడవ్వాలని తెలిపారు. విద్యాసాగర్ ఆసుపత్రిలో 55 సంవత్సరాల మహిళకు రోబోటిక్ పాక్షిక మోకీలు మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా దెబ్బతినని మోకాలు భాగాన్ని యధాతథంగా ఉంచుతూ దెబ్బతిన్న భాగాన్ని మాత్రమే మార్చుతూ సూక్ష్మ పద్ధతిలో తక్కువ కోతతో వందశాతం కచ్చితత్వంతో సహజసిద్ధమైన వాటిని పరిరక్షించామని తెలిపారు. ఈ విధానం ద్వారా తక్కువ నొప్పి, తక్కువ కోత, సహజమైన దెబ్బతినని మోకాలుని పరిరక్షించడం, త్వరిత గతిన రికవరీ, సులువుగా మోకాలు కదలిక ఉంటుందన్నారు. అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీని ఉపయోగించి అభివృద్ధి చెందిన దేశాలలో, నగరాలలో పాక్షిక మోకాలు మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. శస్త్రిచికిత్స చేయించుకున్న మహిళ వెంటనే నడవగలుగుతున్నారని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - వేముల : మండల కేంద్రంలోని వేముల, మబ్బుచింతలపల్లె, వేల్పుల, రాచకుంట పల్లె, భూమయ్యగారిపల్లె సబ్ స్టేషన్‌లో పరిధిలో 33 కె వి మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9–30 గంటల నుంచి 11–30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు విద్యుత్ జెఇ శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని అయా గ్రామ ప్రజలు, రైతులు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలన్నారు.

నేడు 35 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - కడప

భూ సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం బుధవారం 35 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనుందని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్‌లోని బి కోడూరు మండలం పాపన్నపల్లి, బి.మఠం మండలం డి.లింగంపల్లి, బద్వేల్ మండలం అనంతరాజుపేట, గోపవరం మండలం గోపవరం, కలసపాడు మండలం గంగాయపల్లి, మైదుకురు మండలం మిట్టమానిపల్లి, పోరుమామిల్ల మండలం ముసలరెడ్డి పల్లి, కాశినాయన మండలం కతేరగండ్ల(చెన్నంవరం) నిర్వహిస్తారన్నారు. పులివెందుల రెవెన్యూ డివిజన్ లోని చక్రాయపేట మండలం చిలెకంపల్లి, లింగాల మండలం కామసముద్రం, పులివెందుల మండలం పులివెందుల (1120014), సింహాద్రిపురం మండలం చవ్వారిపల్లె, తొండూరు మండలం యాదవకుంట, వేంపల్లె మండలం అలవలపాడు, వేముల మండలం వేముల(1121009), విఎన్ పల్లి మండలం ఎన్.పాలగిరి నిర్వహిస్తారని తెలిపారు. జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ లోని చాపాడు మండలం మొద్రపల్లి, దువ్వూరు మండలం దాసరిపల్లి, జమ్మలమడుగు మండలం గూడెంచెరువు, కొండాపురం మండలం ఓబన్నపేట, ముద్దనూరు మండలం ఉప్పలూరు, మైలవరం మండలం దొడియం, పెద్దముడియం మండలం గుండ్లకుంట, ప్రొద్దటూరు మండలం కల్లూరు, రాజుపాలెం మండలం వెంగలాయపల్లె, ఎర్రగుంట్ల మండలం చిన్నదండ్లూరు నిర్వహిస్తారన్నారు. కడప రెవెన్యూ డివిజన్‌లోని పెండ్లిమర్రి మండలం నందిమండలం, చెన్నూరు మండలం దుగ్గనపల్లి, సికె దిన్నె మండలం కొప్పర్తి, కడప మండలం పాత కడప, కమలాపురం మండలం నల్లింగాయపల్లి, ఖాజీపేట మండలం అపనపల్లి, సిద్ధవటం మండలం నేకనాపురం, వల్లూరు మండలం చిన్నపూత, ఒంటిమిట్ట మండలం మంటపంపల్లి గ్రామాల్లో నిర్వహిస్తారని డిఆర్ఓ తెలిపారు.

డాక్టర్ బి.వి.కె.ధీరజ్‌కు ప్రశంసలు

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం పూర్వ పరిశోధక విద్యార్థి డాక్టర్ బి.వి.కె.ధీరజ్ అంతర్జాతీయ సదస్సులో ప్రశంసలు అందుకున్నారు. ఈనెల 13 నుంచి 15 వరకు న్యూ ఢిల్లీలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో 'ఆంధ్రప్రదేశ్‌లోని వృద్ధులలో అభిజ్ఞా పనితీరుపై సామాజిక–జనాభా చరరాశుల పాత్ర' అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ధీరజ్ పరిశోధన పత్రాన్ని సోషియో సైకలాజికల్ రంగంలో ఉత్తమమైందిగా ఎంపిక చేసి శ్రీ వెంకటేశ్వర అవార్డును అసోసియేషన్ ఆఫ్ జెరోంటాలజీ, ఇండియా అందజేసింది. అతనికి వై వీయూ సైకాలజీ శాఖ డాక్టర్ కె.లలిత మార్గ దర్శకత్వం అందించారు.